

## ఆడ, మగ అనే వివక్షను రూపుమాపాలి

**ఆత్మకూర్(ఎం), నవంబర్ 6 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలం కేంద్రంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి డాక్టర్ స్వాతి అధ్యక్షతన వహించి జిల్లాలో జరుగుతున్నటువంటి భ్రూణ హత్యలు, నవజాత శిశు మరణాలు, బాల్య వివాహాలు, అక్రమ రవాణా, వీధి కుక్కల దాడి, శిశు అమ్మకాల పై అవగాహన కల్పించడం జరిగింది. గర్భిణీ స్త్రీలు నవజాత శిశువులను అమ్మకం జరపకుండా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఎప్పటికప్పుడు తెలియజేయవలసిందిగా కోరారు. ప్యారా లీగల్ వాలంటరీ కాను గంటి శ్రీశైలం మాట్లాడుతూ జిల్లా నడిబొడ్డున నవజాత శిశువును వీధి కుక్కలు నోటిలో కరుచుకొని చంపివేయడం చాలా బాధాకరమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆడ మగ అని తేడా లేకుండా ఇద్దరినీ సమానంగా చూడాలని, సమాన హక్కులు కల్పించాలని వివక్షతను రూపుమాపేందుకు కట్టుదిట్టంగా ప్రభుత్వం పని చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కరుణాకర్, సూపర్వైజర్ సాంబులమ్మ, మరియమ్మ, హెచ్ ఏ ఎం సత్యానందం, వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మనం

## నల్లగొండ

### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 07 నవంబర్ 2023 పేజీలు: 8


# అక్రమాలకు... చెక్ పెట్టినందుకేనా..?

- ప్రజలు ఇబ్బంది పడే పనులను సహించని మంత్రి
- స్వలాభంతో పార్టీని వీడిన... జనమే తనకు ముఖ్యం
- ఎవరేమనుకున్న.... అభివృద్ధి సంక్షేమం ఏజెండానే తన ఆయుధం
- ఓటర్లు గర్వపడేలా 9 సంవత్సరాలు పాలన సాగించా
- గత పాలకులమాదిరిగా అవినీతి అక్రమాలు సహించే ప్రసక్తేలేదు
- 2018 ఎన్నికల అనుభవాలతో.... కిందిస్థాయి క్యాడర్‌ను దింపిన గుంటకండ్ల
- హ్యాట్రిక్ విజయం కోసం వ్యూహ రచనలు సిద్ధం చేస్తున్న వైనం
- ''మనం''తో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి....





**సూర్యాపేట నవంబర్ 06 మనం ప్రతినిధి:** తనను ఎవరు ఏమనుకున్న...... ఎన్ని విమర్శలు గుప్పించిన ప్రజల ఇబ్బంది కలిగే ఏ పని తన దృష్టికి వచ్చిన ఉపేక్షించేకపోవడంతో బిఆర్ఎస్ పార్టీపై విషంకక్కుతున్నారని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా...... **మనం దిన పత్రికతో** తన మనోగతాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను వెల్లడించారు..... గత పాలకుల హయంలో సూర్యాపేట ప్రజానీకం నేరుగా తమగోడును శాసన సభ్యుడిని కలిసి చెప్పుకున్న సందర్భాలు లేవని.... సూర్యాపేటలో వాణిజ్య వ్యాపారల తో పాటు ఇతర రంగాలలో సిండికేట్ దందాలు నిర్వహించారని..... 2014 జూలై మాసంలో ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి ఇలాంటి వ్యవహారాలకు పూర్తిగా చరమగీతం పాడి ప్రశాంతమైన వాతవరణంలో ఉద్యోగ వ్యాపారాలు ప్రజలు సాగిస్తున్నారని చెప్పుకోచ్చారు ..... గతపాలకుల సమయంలో ప్రజలకు సరైన సంక్షేమ పథకాలు అందలేదని, పైసలు ఇస్తేనే పనులు జరిగే పరిస్థితి ఉండేదని, కానీ నేడు ఆ పరిస్థితిని పూర్తిగా రూపుమాపామని, ఎన్నికల్లో మిగతా 2లో...

## 12.5లక్షల విలువల గంజాయి సీజ్





- అంతరాష్ట్ర సరిహద్దు రామాపురం చెక్ పోస్టు వద్ద వాహనాల తనిఖీలో స్వాధీనం
- ప్రజల ఆరోగ్యాలకు హానికలిగించే నిషేదిత పదార్దాలతో వ్యాపారం చేస్తే కఠిన చర్యలు
- పిల్లల అలవాట్లని తలిదండ్రులు గమనిస్తు ఉండాలి

**జాజిరెడ్డిగూడెం, నంబర్06(మనం న్యూస్):** ప్రజల ఆరోగ్యాలకు హానికలిగించే నిషేదిత పదార్దాలతో వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ఆంధ్ర బార్డర్ రామాపురం చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా 5వతేది తెల్లవారు జామున విజయవాడ వైపుగా వస్తున్న వైజాగ్‌కు చెందిన ట్రావెలింగ్ బస్‌ను తనిఖీ చేయడం జరిగింది. ఈతనిఖీల్లో అనుమానస్పం దంగా ఉన్న ట్రావెలింగ్ బ్యాగ్స్‌ను గుర్తించి సీజ్ చేయడం జరిగిందన్నారు. మహారాష్ట్ర మిగతా 2లో...

## కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్న బీఆర్ఎస్ ముఖ్యనాయకులు

- తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే
- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హుజూర్‌నగర్,నవంబర్6,మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలో, మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు బీఆర్ఎస్‌ను వీడి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ పార్టీకి మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తేజవత్ రవినాయక్, బెల్లంకొండ శ్రీనివాస్, ముఖ్యనాయకులు దగ్గుపాటి బాబురావు, తేజవత్ సైదులు నాయక్ వారి అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో హుజూర్‌నగర్ పట్టణ, మండల ముఖ్యనాయకులు, బూత్ కన్వీనర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో 100శాతం మిగతా 2లో...

## పోచం సుజాత రచించిన సుజాత సుమాలు కవితా సంకలనాన్ని ఆవిష్కరించిన హోం మంత్రి మహమూద్ అలీ



**మనం మోత్కూర్ :** మోత్కూర్‌కు చెందిన ప్రజాభారతి సాహితీ, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ సభ్యురాలు, ప్రముఖ కవయిత్రి పోచం సుజాత రచించిన సుజాత సుమాలు కవితా సంకలనాన్ని సోమవారం హైదరాబాదులోని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ ఛాంబర్‌లో ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2023-24 ఆర్థిక సంవత్సరంలో గ్రంథ ప్రచురణకు ఆర్థిక సహాయం పథకం కింద సుజాత సుమాలు కవితా సంకలనానికి ఆర్థిక సహాయం మిగతా 2లో...

ప్రజలకు ఎన్నికల నియమనిబంధనలపై అవగాహన కల్పించాలి: ఎస్పీ 2లో..

నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కృషి: మంత్రి 3లో..

ప్రజల గొంతుక కమ్యూనిస్టులను గెలిపించాలి...! 7లో..

## పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులు వెంటనే పూర్తి చేసుకోవాలి



**భువనగిరి, నవంబర్6 (మనం న్యూస్):** పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులను వెంటనే పూర్తి చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే సెక్టార్ ఆఫీసర్లను ఆదేశించారు. సోమవారం నాడు ఆయన 94- భువనగిరి, 97- ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 64 మంది సెక్టార్ అధికారులకు విధులు, బాధ్యతలపై జరిగిన అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొని సెక్టార్ల వారిగా పోలింగ్ స్టేషన్లలో త్రాగునీరు, ర్యాంపులు, విద్యుత్ సౌకర్యం, వెబ్ కాస్టింగ్ కోసం అవసరమైన త్రీ పిన్ సాకెట్ల ఏర్పాటు, ఫాన్స్, టాయ్లెట్స్, ఫర్నీచర్, టెంట్‌ల ఏర్పాట్లపై విపులంగా సమీక్షించారు. ఇంకా మిగిలిపోయిన పనులను త్వరిగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రూట్లపై అవగాహన ఉండాలని, పోలింగ్ స్టేషన్లలో నెంబరు, నియోజకవర్గం నెంబరు సూచిస్తూ పెయింటింగ్ పనులు చేయడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా మిగిలి ఉంటే వెంటనే పెయింటింగ్ పూర్తి చేయించాలని మిగతా 2లో...

c m y k

## 12.5లక్షల విలువల గంజాయి సీజ్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి చెందిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ. 30వేల నగదు, 3సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని కోదాడ రూరల్ పీఎస్ నందు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని కోదాడ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు రామాపురం అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద చేపట్టిన సందర్భంలో ఆంధ్రా నుంచి హైదరాబాద్ వెళుతున్న ప్రైవేట్ బస్సు నెంబర్ పీఐ04ఏ 254లో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఒక పురుషుడు ఇద్దరు మహిళను అదుపులకు తీసుకొని విచారిండడం జరిగిందని తెలిపారు. మహారాష్ట్రకు చెందిన పండ్లు అమ్మే రాయగడ్ జిల్లా నివాసి అవదేశ్ చంద్రశేఖర్ వర్మ అదే ప్రాంతానికి చెందిన గృహిణిలు శైల ప్రదీప్ దండకర్, సారిక విలాస్ మోహితేలను అరెస్టు చేశామని చెప్పారు. వారి వద్ద నుండి మొత్తం 50కేజీల గంజాయి 30వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయిని అక్రమ రవాణా దారులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన కోదాడ డీఎస్పీ బి. ప్రకాష్, సీఐడి రామకృష్ణారెడ్డి, రూరల్ ఎస్ఐ సాయి ప్రశాంత్, హెడ్ కానిస్టేబుల్ ఎస్కే అబ్దుల్ సమద్‌ను ఎస్పీ అభినందించారు.

## పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులు వెంటనే పూర్తి చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. 80 సంవత్సరములు నిండిన వారికి, దివ్యాంగులకు 12D ఫారముల పంపిణీ చేయడం జరుగుతున్నందున ఇంకా అందని వారు ఉంటే గుర్తించి ఉంటే వెంటనే పంపిణీ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ రోజు జరిగే పోలింగ్ విధానంపై, ఇవిఎం యంత్రాలపై, సీలింగ్ చేసే విధానంపై, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఇచ్చే ఫారములు, కవర్స్, మెటీరియల్పై, మాక్ పోల్ విధానంపై, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు సందర్శించినప్పుడు చేపట్టిన ఏర్పాట్లపై వారికి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## పోచం సుజాత రచించిన సుజాత సుమాలు కవితా సంకలనాన్ని ఆవిష్కరించిన హోం మంత్రి మహమూద్ అలీ

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తూ ఎంపికైనది.సుజాత సుమాలు" కవితా సంకలనాన్ని పరిశీలించిన హోం మంత్రి పోచం సుజాతను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవభారత నిర్మాణ సామాజిక సేవ సంస్థ అధ్యక్షులు సూరేపల్లి రవి కుమార్, పోచం స్వామి కవయిత్రి విజయలక్ష్మి వడ్డేపల్లి ,సూరేపల్లి సంపత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాభారతి అధ్యక్ష కార్యదర్శులు కవులు దేవినేని అరవిందరాయుడు, గుమ్మిడేల్లి వెంకన్న, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**మనం, నిడమనూరు:** మండలంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ నిడమనూరు పట్టణ అధ్యక్షురాలు రావిరాల శ్రీలత అదేవిధంగా ఏం పాడు గ్రామం నుంచి 50 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జై వీరెడ్డి సమక్షంలో చేరారు. దాదాపుగా అసంతృప్తి నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# అక్రమాలకు... చెక్ పెట్టినందుకేనా...?

(మొదటి పేజీ తరువాయి)

ఒకరకంగా ఓట్లు పడిన తర్వాత మరోరకంగా మాట్లాడే నైజం ప్రతిపక్షపార్టీలదే తప్ప బిఆర్ఎస్ పార్టీకి లేదని అన్నారు.

**ప్రజలు ఇబ్బంది పడే పనులను సహించే ప్రసక్తేలేదు**

అధికార బిఆర్ఎస్ పార్టీని అడ్డం పెట్టుకుని ప్రజలను ఇబ్బందిపెట్టే పనులను మా పార్టీ నాయకులైన సరే గడిచిన 9 సంవత్సరాలలో ఏనాడు సహించలేదని,.... ఇప్పుడు పార్టీని వీడి తనపై విమర్శలు గుప్పించిన వారు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. తమ ఆటలు తన పాలనలో సాగవని తెలిసి పార్టీతో తెగింపు చేసుకుని, బిఆర్ఎస్ పార్టీకి మచ్చ తెచ్చే విధంగా ఆరోపణలు చేస్తున్నారని, ఇటీవల ప్రతిపక్షాలు తరుచు విమర్శిస్తున్న విధంగా తానెప్పుడు ఏ సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా వ్యవహరించలేదని ఒక ప్రశ్నకు బదులిచ్చారు.

**స్వలాభంతో పార్టీని వీడిన.... జనమే తనకు ముఖ్యం**

స్వలాభం కోసం గులాబీ పార్టీని వీడిన నాయకుల కంటే ఎల్లప్పుడు తనను నమ్ముకుని ఉండే సామాన్య కార్యకర్తలు, జనమే పార్టీ బలమని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకం ద్వారా లబ్ధిపొందారని విషయాన్ని గుర్తుచేశారు..... సబ్బండ వర్గాలకు సిఎం కేసిఆర్ పథకాల పేరుతో న్యాయం చేశారని, రాష్ట్రంలో మళ్లి బిఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు.

**తొమ్మిదిన్నర సంవత్సరాలు ఓటర్లు గర్వపడేలా అభివృద్ధి చేశా**

సూర్యాపేట శాసన సభ్యుడిగా రెండు పర్యాయాలు నియోజకవర్గ ప్రజలు తనను గెలిపించినందుకు గడిచిన తొమ్మిదిన్న సంవత్సరాలలో ఓటర్లు గర్వపడేలా నియోజకవర్గంలో రూ. 7.254 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానని, ఇందులో రూ. 15వందల కోట్లతో సూర్యాపేట పట్టణాన్ని అభివృద్ధి పరిచానని, దీనిలో భాగంగా విశాలమైన పట్టణ ప్రధాన రహదారి, మినీట్యాంక్ బండ్, పట్టణ ప్రగతిలో భాగంగా పార్కులు, ఇంటిగ్రేటేడ్ మార్కెట్ నిర్మాణం, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీనుండి బరిలోకి దిగేముందే అభ్యర్థులకు.... స్వచ్ఛందంగా ప్రజా సేవా చేసేందుకే ముందుకు రావాలే తప్ప..... స్వలాభం, సంపాధాక్షతో కాదని చెప్పిన సందర్భాన్ని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఇక్కడి యువతకు సూమారు 4వేల మందికి ఉపాధికల్పించాలనే ఉద్దేశ్యంతోనే దేశంలోనే అగ్రస్థానంలో టాస్క్ సంస్థ ఉందని, దాని ద్వారానే ఐటి హబ్‌ను ఇక్కడకు తీసుకువచ్చానని, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయాత్నాలు జరిగాయని, ఇలా 60 ఏండ్లలో జరిగే పురోగతి 10 సం.లలో చేసి చూపానని అన్నారు.

**2018 ఎన్నికల అనుభవాలతో కింది స్థాయి క్యాడర్‌ను దింపాం**

ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ పట్టణాలలో 2018 ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సామాన్యనిడితో మమేకమయ్యే కిందిస్థాయి క్యాడర్‌ను రంగంలోకి దింపామని, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులతో పాటు అర్హులై ఉండి సంక్షేమ ఫలాలు అందని వారి పేర్లతో సహ నవోదు చేసుకునేందుకు ప్రత్యేకంగా చోరువతీసుకుంటున్నామని అన్నారు.

**మూడవ సారి విజయం ఖాయం**

అటు రాష్ట్రంలో ఇటు సూర్యాపేట నియోజకవర్గంలో మూడవ సారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు తమను ఆశీర్వదిస్తారని నమ్మకం ఉందని, గుంటకాడి నక్కల మాటలు,తోడేలు రాజకీయాలు, అవినీతి ఆరోపణలు ఎన్ని చేసిన వెనకాడేదిలేదని, జనమే బిఆర్ఎస్ పార్టీకి కొండంత బలమని ప్రతి పక్షనాయకులకు భయపడేదేలేదని చెప్పుకోచ్చారు.

# కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్న బీఆర్ఎస్ ముఖ్యనాయకులు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని రాహుల్‌గాంధీ నేతృత్వంలో ప్రజలకిచ్చిన 6గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలు అన్ని విధాల దోచుకోబడ్డారని ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తన హయాంలో జరిగిన అభివృద్దే తప్ప బీఆర్ఎస్ పాలనలో ఒరిగింది ఏమిలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్



పాలకుల అవినీతి అక్రమాలను వెలికితీసి తగిన గుణపాఠం చెప్పుతామన్నారు. ఈ కార్యక్రమ ంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాముల శివారెడ్డి, యరగాని నాగన్న, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, దొంగరి వెంకటేశ్వర్లు, తన్నీరు మల్లిఖార్జున్,బాచిమంచి గిరిబాబు, గల్లా వెంకటేశ్వర్లు, దొంతగాని శ్రీనివాస్, దొండపాటి అప్పిరెడ్డి, చెక్కర వీరారెడ్డి, గెల్లి అర్చనరవి, గూడెపు శ్రీనివాస్, కోతి సంపత్‌రెడ్డి, కస్తాల శ్రావన్‌కుమార్, కుక్కడపు మహేష్, కోలపూడి యోహాన్, దయాకర్, ముఖ్యనాయకులు, బూత్‌కన్వీనర్లు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎన్నికల నియమనిబంధనలపై అవగాహన కల్పించాలిః ఎస్పీ

- గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా ప్రతి అంశంపై దృష్టి సారించాలి
- ఎన్నికల విధులు నిర్వర్తిస్తునే ప్రజా ఫిర్యాదులపై వేగంగా చర్యలు తీసుకోవాలి
- నాగారం, అర్వపల్లి పీఎస్‌లను ఆకస్మిక తనిఖీ

**జాజిరెడ్డిగూడెం, నంబర్06(మనం న్యూస్)ః** గ్రామాల్లోని ప్రజలకు ఎన్నికల నియమనిబంధనలపై అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. సోమవారం అర్వపల్లి, నాగారం పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఎన్నికల విధులు నిర్వహర్తిస్తునే ప్రజా ఫిర్యాదులపై వేగంగా చర్యలు తీసుకోవాలని ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లను ఎన్ఫోర్స్మెంట్ నిర్వహణ ఆకస్మిక తనిఖీలు సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా, అక్రమ రవాణా, ప్రలోబాలు నిరోధం అంశాలపై సమీక్షించారు. గత ఎన్నికలలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులను సమస్యలు సృష్టించే వ్యక్తులను బైండోవర్ చేయాలన్నారు. ప్రతి అంశంపై దృష్టి పెట్టాలన్నారు.



ఆనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఉన్న మండల భౌగోళిక మ్యాప్‌ను మండల పరిధిలో నమోదవుతున్న నేరాల కేసులను తెలుసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై పటిష్ఠ నిఘాఉంచి ఎన్నికల వేళ గ్రామాల్లో అలజడులు జరగకుండా ఎన్నికల నియమ నిబంధనలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, సీఐ శివశంకర్, ఎస్ఐలు అంజిరెడ్డి, సైదులు, సిబ్బంది ఉన్నారు.



# జోరుగా అసుక అమక్ర రవాణా

- సీసీ కెమెరా సాక్షిగా పోతున్న ఇసుక ట్రాక్టర్లు

**తిరుమలగిరి, నవంబర్06(మనం న్యూస్)ః** తిరుమలగిరి మండల కేంద్రంలోని అనంతారం బిక్కేరు వాగు నుంచి ఇసుక ట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. ఎన్నికల సమయంలో ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న పోలీసులు, ఏలాంటి లైసెన్స్, పర్మిషన్ లేకుండా వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లు మాత్రం చూసి చూడనట్టుగా పోలీసులు వదిలివేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అర్ధరాత్రి నుంచి ఉదయం 10గంటల వరకు వెళ్తున్న ట్రాక్టర్లు వెళుతున్నాయి. ఇసుక రవాణాపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని భూగర్భ జలాలు అడుగుంటుతున్నాయని రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కృషి: మంత్రి





**సూర్యాపేట నవంబర్ 06 మనం ప్రతినిధి:** వంద శాతం మ్యానిఫెస్టోను అమలు చేసే పార్టీ ఒక్క బిఆర్ఎస్ పార్టీనే అని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఫంక్షన్‌హాలులో ది సూర్యాపేట కార్పెంటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ పదవీ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అథితిగా మంత్రి పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సిఎం కేసిఆర్ నాయకత్వంలో కడుపు నిండా తిండి దొరుకుతుందని, ఒక్క పూట తిని రెండు పూటలు పస్తులు ఉండే రాష్ట్రాలు భారత దేశంలో ఇంకా ఉన్నాయని ఇది నేను చెబుతున్న విషయం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతుందని పేర్కోన్నారు. బిఆర్ఎస్ సర్కార్‌లోనే 24 గంటల కరెంట్, రైతుకు పంట సాయం, రైతు బీమా, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, లాంటి అనేక సంక్షేమ పథకాలు కేవలం మీ ఒక్క ఓటుతోనే వచ్చాయని, గత ప్రభుత్వంలో వృద్దాప్య పింఛన్లు రూ. 200 నుండి ప్రస్తుతం రూ. 4000 లకు చేరుకున్నామని తెలిపారు. మహిళల పక్షపాతి సిఎం కేసిఆర్ కనుకనే మహిళల పేరుతోనే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పేర్కోన్నారు. 2014, 2018 రెండు పర్యాయాలు నన్ను గెలిపించారని, మీరు గర్వపడేలా పని చేశానని, మూడవ సారి తనను గెలిపిస్తే ప్రభుత్వం ఇస్తానంటున్న అన్ని పథకాలను, హమీలను నేరవేర్చుతానని, సూర్యాపేట యువత 4వేల మందికి ఉద్యోగాలను కల్పించడమే తన లక్ష్యమని, దానిలో భాగంగానే ఐటి హబ్, పరిశ్రమహబ్‌ను తీసుకొచ్చమని, సూర్యాపేట నియోజకవర్గంలో ఇల్లులేని కుటుంబం ఉండకూడదని, గృహలక్ష్మీ పథకం, ప్రస్తుతం కాసరబాద రోడ్డులో ఉన్న రెండు పడకల గదుల వెంబడి మరికొన్ని డబుల్ బెడ్‌రూమ్ లను కట్టించి అర్హులకు అందిస్తానన్నారు. నేను ఎవరిని తిట్టడం, కొట్టడంలాంటి పనులు చేయలేదని, మంది ఆస్తులను దోచుకునేదొపిదారులే తనకు శత్రువులని, గ తంలో మాదిరిగా రౌడీయిజం తన పాలనలో కొనసాగదని తేల్చిచెప్పారు. గృహలక్ష్మీ, బీసీ బందులు నిరంతర ప్రక్రియగా కొనసాగుతా యని అన్నారు. సిఎం కేసిఆర్ మరోసారి అధికారంలో వస్తే వంట గ్యాస్ ధర రూ. 400, రేషన్ కార్డు ఉన్నవారం దరికి సన్నబియ్యం వంటి పథకాలు అందిస్తారని పేర్కోన్నారు. సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు తనను నమ్మి ఓటు వేస్తే వారు గర్వించే విధంగా పనులు చేశానని, మరోసారి గెలిపించి శాసన సభకు పంపిస్తే అదే విధంగా పని చేస్తానని వెల్లడించారు. అంతకు ముందు కుడకుడలో అంత్యోదయ మహిళా పరస్పర సహకార పొదుపు సంఘం సర్వసభ్య సమావేశానికి ఆయన సతీమణి గుంటకండ్ల సునీతతో కలిసి హజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గొపగాని నారాయణగౌడ్, జిల్లా గ్రంథాలయా సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఆ సంఘం నూతన అధ్యక్షుడు బైరోజు లింగాచారి, కార్యదర్శి కట్టోజు గోపి, ఉపాధ్యక్షుడు భూషణం, సభ్యులు బహురోజు ఉపేందర్, పోతుగంటి వీరాచారి, గొవిందచారి, పర్వతం నరేష్, అక్కెనపల్లి శ్రీనివాసచారి, వెంకన్న చారి, మనోహర్, కిరణ్, భరత్ చారి, తదితరులు పాల్గోన్నారు.

## ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షుడిగా ముస్తఫ



**హుజూర్‌నగర్,నవంబర్6,మనంన్యూస్:** పట్టణానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త షేక్. ముస్తఫను ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ సోమవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ఎన్ఎస్‌యుఐ శక్తివంచన లేకుండా కృషి చేయాలని కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం రాజశేఖర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, అమరబోయిన సతీష్, యడ్ల విజయ్, వీర్లపాటి గాయత్రి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు బాచిమంచి గిరిబాబు, దేవిశెట్టి రామూర్తి, ముశం సత్యనారాయణ, గల్లా వెంకటేశ్వర్లు, సులువ చంద్రశేఖర్, కడియాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ గెలుపు శక్తివంచన లేకుండా కృషి చేయాలి

– నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే సైదిరెడ్డి దిశానిర్దేశం

– బీఆర్ఎస్‌లో ఆగని చేరికలు



**హుజూర్‌నగర్,నవంబర్6,మనంన్యూస్:** బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు నాయకులు, కార్యకర్తలు, బూత్‌కన్వీనర్లు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాలు శక్తివంచన లేకుండా పనిచేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డి నివాసంలో నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, మండల కన్వీనర్లు, ఇంఛార్జ్‌లు, సమన్వయ కర్తలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి విస్తృతంగా తీసుకెళ్ళాలన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమని హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామని ప్రతిఒక్కరికి అండగా ఉంటానన్నారు. 30న జరగనున్న పోలింగ్ రోజు అప్రమత్తంగా ఉండి కారు గుర్తుపై ఓటు వేసేలా ఓటర్లను చైతన్యవంతం చేయాలన్నారు. అనంతరం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో విశ్రాంత ఉద్యోగులతో, మిర్యాలగూడ రోడ్డులో ఉన్న హమాలీ కార్మికులతో మాట్లాడి బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు.

**మఠంపల్లిలో...** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ సోమిరెడ్డి మంగమ్మ వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి వారి అనుచరులు సైదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రాముడు, వెంకన్న, జనార్ధన్‌రావు, భూపతి, సరస్వతి, భూమయ్య, భావన, ఆదెమ్మలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం



**సూర్యాపేట టౌన్ నవంబర్ 06 మనం న్యూస్:** ఎన్నికల నిబంధనల ప్రకారం మూడెళ్లక న్న ఎక్కువ కాలం ఇక్కడే జిల్లా అధికారులుగా విధులు నిర్వహిస్తున్న వారిపై కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ చర్యలు తీసుకోవాలని లేదంటే బిజెపి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని బిజెవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డిలు హెచ్చరించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సూర్యాపేట జిల్లాగా ఏర్పడి నాటి నుండి డిప్యూటేషన్‌పై వచ్చిన జిల్లా అధికారులు రెండో సారి ఎన్నికలు జరుగుతున్న ఇంకా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారని, మంత్రి జగదీష్‌రెడ్డి గెలుపు కొరకు వీరంతా పని చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు పిర్యాధు చేసిన పట్టించుకోవడం లేదని, బిఆర్ఎస్ గెలుపు కొరకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు అనిపిస్తుందని విమర్శించారు. మంత్రికి మేలు చేసేవిధంగా ఇక్కడ అధికారులు పని చేస్తున్నారని, ఓ 19 మంది అధికారులపై పిర్యాధు చేసిన ఏమాత్రం కలెక్టర్‌కు పట్టింపులేకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్నారు. త్వరితగతిన వారిని బదీలి చేయకపోతే బిజెపి నాయకులు, కార్యకర్తలు అంతకలిసి కలెక్టరేట్‌ను ముట్టడించి తీరుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు కౌన్సిలర్ కట్కూరి కార్తిక్‌రెడ్డి, కర్నాటి కిషన్, నర్సింహ, తదితరులు పాల్గోన్నారు.

# బిసి ముఖ్యమంత్రి ప్రకటనతో బిజెపి ఆదరణ: సంకినేని



**సూర్యాపేట టౌన్ నవంబర్ 06 మనం న్యూస్:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్‌షా ఇచ్చిన బిసి ముఖ్యమంత్రి హామీతో పార్టీకి ఆదరణ పెరిగిందని, ఇతర పార్టీల నుండి బిజెపిలోకి వలసలు వస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్రావు తెలిపారు. సోమవారం ఆయన నివాసంలో ఆత్మకూర్ ఎస్ మండలానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు సంకినేని సమక్షంలో బిజెపి కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగానే చూశాసని, ప్రజా సమస్యలను పట్టించుకునే పాపన పోలేదని అన్నారు. బిజెపిలోని సామాన్య కార్యకర్తలకు సైతం సముచిత స్థానం లభిస్తుందని పేర్కోన్నారు. పార్టీలో చేరినవారిలో రావుల వెంకన్న, రమేష్, వెంకటరాములు, దుర్గయ్య, రామస్వామి, ఉపేందర్, తిరుమలేష్, సారయ్య, తదితరులు ఉన్నారు.

**బిజెపి పట్టణ అధ్యక్షుడి నియామకం**

సూర్యాపేటలోని ఆర్యవైశ్యులను ఒక్క తాటిపైకి వచ్చేలా ఆ వర్గానికి చెందిన కోటగిరి రాధకృష్ణను పట్టణ బిజెపి అధ్యక్షుడుగా సోమవారం నియమించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్రావు నియామక పత్రాన్ని అందజేశారు.

# అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తా: ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి



**చింతపల్లి నవంబర్ 6 (మనం న్యూస్):** అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి తెలిపారు. చింతపల్లి మండలంలోని పాలెం తండా, చౌల్ల తండా అంగన్వాడీ కేంద్రాలో చిన్నారులకు, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు సోమ వారం ఐసిడిఎస్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కవిత, పుష్ప, అయాలు లక్ష్మి, చాంది, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా

- ప్రజల ఆదరణతో ఎమ్మెల్యేగా గెలుస్తా
- ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు



**హుజూర్‌నగర్,నవంబర్6,మనంన్యూస్:** ఆలిండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ తరుపున సింహం గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఇంటింటి ప్రచారం చేపడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిస్తే చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రచారంలో సింహం గుర్తుపై ఓటు వేయాలని ఓజో ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టానన్నారు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చాననిత స్థానికుడినైన తనను మీ బిడ్డగా గుర్తించి సింహం గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫార్వడ్ బ్లాక్ పార్టీ నాయకులు, ఓజో ఫౌండేషన్ టీం సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ



**మునుగోడు నవంబర్ 06(మనం న్యూస్).** మునుగోడు మండల రత్తిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బొల్గురి లింగస్వామి (తాపీమేస్త్రి) ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు ప్రమాదవశాత్తు కాలు విరిగిపోయినది కుటుంబంలో పెద్దదిక్కు అయినా లింగస్వామి మంచాన పడటం కుటుంబానికి దిక్కుతోచనీ నిస్సహాయ స్థితిలో ఉన్నారు.యూట్యూబ్ ఛానల్ ద్వారా విషయం తెలుసుకున్న దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుషిపాక వెంకటయ్య నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన ఈయన నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను ఆ పేద కుటుంబానికి అందజేశాడు. ఈ కార్యక్రమంలో. ఫౌండేషన్ చైర్మన్ బుషిపాక వెంకటయ్య, ఎదుల్ల పృద్వి, పెరమళ్ళ రాంబాబు పాల్గొన్నారు.

## జన సంద్రోహం నడుమ డాక్టర్ అంజి యాదవ్ నామినేషన్

**కోదాడ,నవంబర్ 06మనం న్యూస్:** భారీ జన సంద్రోహం నడుమ డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అంజి యాదవ్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో అవినీతి రాజకీయాలకు కుటుంబ రాజకీయాలకు చమర గీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.కోదాడ నియోజకవర్గ యువ త కొత్త రాజకీయ వైపు యువ నాయకుల వైపు ఉద్యమ నాయకుల వైపు ముగ్గు చూపుతున్నారని అన్నారు. నా నామినేషన్ కి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. నా గుర్తు సింహం గుర్తు కావున నాయకులు కార్యకర్తలు సింహం గుర్తుకు ఓటు వేసి అధికార ప్రతిపక్ష పార్టీలకు దీటుగా నన్ను గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాకు స్టేట్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజ్ దీప్ రెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు శేఖర్ పాల్గొన్నారు.



## అధికారంలోకి వస్తాం... 6గ్యారెంటీ పథకాలు అమలు చేస్తాం

- నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- ఎంపీ ఉత్తమ్ సమక్షంలో భారీ చేరికలు



**గరిడేపల్లి/మఠంపల్లి,నవంబర్6,మనంన్యూస్:** ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, 6గ్యారెంటీ పథకాలను 100శాతం అమలు చేస్తామని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి,మఠంపల్లి మండల కేంద్రాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులతో, బూత్‌స్థాయి కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సీఎం కేసీఆర్ అబద్దపు ఆచరణ కానీ హామీలను ప్రజలు నమ్మరన్నారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తన అనుచరులతో భూకబ్జాలకు, అవినీతి అక్రమాలకు



పాల్పడుతున్నారన్నారు. సొంత పార్టీ ప్రజాప్రతినిధులే సైదిరెడ్డి అవినీతిని విబేధిస్తూ అన్ని మండలాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు వారి అనుచరులతో కలిసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధిస్తుందఎ న్నారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి, మఠంపల్లి మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, భూక్య మంజూనాయక్, ముఖ్యనాయకులు, బూత్‌కన్వీనర్లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో లీకులు, క్రాకులు తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు



**గుండాల, నవంబర్, 6, 11, 2023 మనం న్యూస్** గుండాల, బి ఆర్ ఎస్ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో విద్యార్థుల ప్రశ్న పత్రాలు లీకులు, కట్టించిన డ్యాములు తప్ప తెలంగాణ రాష్ట్ర సామాన్య ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు అని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఆరోపించారు సోమవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ గత 60 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి తప్ప కెసిఆర్ 10 సంవత్సరాల పరిపాలనలో ఎలాంటి అభివృద్ధి జరగకపోగా ప్రజాప్రతినిధులు కోట్లాది డబ్బులు వెనక వేసుకున్నారని ఆరోపించారు బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని తెలిపారు గత రెండు పర్యాయాలు ఆలేరు నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పనిచేసిన ఎక్కడ డబుల్ బెడ్ రూములు కట్టలేదని దళితుల అందరికీ దళిత బంధు అందించలేకపోయారని అన్నారు ఈసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పేద ప్రజలు అభివృద్ధి చెందుతారని తెలిపారు కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి మాజీ ఎంపీపీ ధ్యాప కృష్ణారెడ్డి రాజరత్నం లింగాల భిక్షం పొన్నగాని నారాయణ చిందం ప్రకాష్ రామచంద్రు పోద్దేటి వెంకన్న అనపర్తి యాదగిరి ఆవుల సాయి కొడపర్తి భాస్కర్ మైస రమేష్ అత్తి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా:ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**చింతపల్లి నవంబర్ 6 (మనం న్యూస్):** సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ తిరిగి అవకాశంతో పాటు ఆశీర్వదిస్తే దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని దేవరకొండ శాసనసభ్యులు రమావతు రవీంద్ర కుమార్ అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాలలో ప్రజలందరికీ పూర్తిస్థాయిలో మౌలిక వసతి సౌకర్యాలతో పాటు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేవలం సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం అవినీతి అక్రమాలకు పాల్పడుతూ రాష్ట్రంలో కుంభకోణాలకు చిరునామాగా మారిందన్నారు. 10 సంవత్సరాల సీఎం కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి చెందిందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని జోస్యం చెప్పారు. ఆలయ వేద బ్రాహ్మణుల ఆశీర్వచనం తీసుకున్నారు. మాట్లాడుతూ...మ్యానిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత దేశంలో బీఆర్ఎస్ పార్టీ దే అని చేసినవి ప్రజలకు చెప్పడానికి బీఆర్ఎస్ కు వంద ఉంటే.. కాంగ్రెస్ కు ఏమి లేదు అని అన్నారు.సాగు, తాగు,సంక్షేమ రంగాలను సమానంగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసిఆర్ ది అని ఆయన తెలిపారు.ప్రజా సంక్షేమ పథకాలను అడ్డుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.రేవంత్ రెడ్డి ఇటీవల మాట్లాడుతూ...రైతులకు 3 గంటల కరెంటు కావాలన్న కాంగ్రెస్ కావాలో..24 గంటల కరెంట్ ఇస్తున్న బిఆర్ఎస్ కావాలో ప్రజలు తేల్చుకోవాలి.2000 పింఛన్లు ఇస్తూ, ప్రజల నీటి కష్టాలు తీర్చి,బిడ్డ పెళ్లికి లక్ష రూపాయలు ఇస్తున్నది కేసీఆర్ గారు. ఒకప్పుడు 200 పింఛన్లు ఉంటే, దాన్ని 2000 చేశారు. ఇప్పుడు 5000 పింఛన్ చేయబోతున్నారు. మహిళలకు 3 వేల రూపాయలు ఇవ్వబోతున్నాం.రేషన్ కార్డు వారికి సన్న బియ్యం ఇవ్వబోతున్నారు.రైతు బీమా ద్వారా 5 లక్షలు ఇస్తున్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ బీమా ద్వారా లక్ష కుటుంబాలకు బీమా చేయబోతున్నాం.300 ఉన్న గ్యాస్ ధరను నేటి ప్రభుత్వాలు 1200 లకు పెంచాయి.సీఎం కేసీఆర్ గారు 400 లకే గ్యాస్ ఇవ్వబోతున్నారు.రైతు బంధును అడ్డుకునేలా కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ ను బొందపెట్టాలి అని



పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికి తెలపాలని కోరారు.భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను వివరించాలని కార్యకర్తలకు సూచించారు.కేసీఆర్ మూడోసారి సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. ప్రతీ కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని,ప్రతి గ్రామానికి వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి,రైతు బంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్య సాగర్ రావు,ప్రదాన కార్యదర్శి ఉజ్జయిని నరేందర్ రావు, బిఆర్ఎస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,మండల బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ,గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, స్థానిక సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు బా దే పల్లి పులిరాజు గౌడ్, మాస భాస్కర్, మళ్లోజు జగన్, కాషగౌని యాదయ్య, బాదే పల్లి నిరంజన్ గౌడ్, గ్యార పోశయ్య, పోలే పల్లి నరేశ్, జీట్ట జగన్, బొడ్డు మధు, నాయకులు,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలుఅభివృద్ధి

**-ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు**





**అడవిదేవులపల్లి, నవంబర్ 6, (మనం న్యూస్ ):** సీఎం కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయని నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అడవిదేవుల పల్లి మండలంలోని నడిగడ్డ, జాలకోటితడ, సారెగూడెం, నల్లమిట్టతం డా, బంగారికుడు తండ, చింతచెట్టుతండ, మొలకచర్ల, బాలాజీ తండ, బాల్నేపల్లి, చిట్యాల, ముదిమాణిక్యం తదితర గ్రామాల్లో ప్రగతియాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాలల్లోని వీధుల్లో, ఇంటింటికి వెళ్ళి ప్రజలను కలుసుకుని ఓట్లను అభ్యర్థించారు. వివిధ గ్రామాలల్లో మహిళాల కోలాట బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాలలో పెద్దఎత్తున స్వచ్ఛంధంగా ప్రజలు కదలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడుతూ గిరిజన తండాలు, గ్రామీణ ప్రాంతాలపై తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రజల స్థితిగతులు తనకు తెలుసన్నారు. మండలం లోని పలు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టానన్నారు. టేలాండ్ భూముల సమస్యల పరిష్కారం కోసం లిఫ్ట్ ఇ గేషన్ స్కీంను మంజూరు చేయించానన్నారు. దీంతో. మొల్కచర్ల, కొత్తూరు, ఉల్సాయిపాలెం, బాల్నే పల్లి,బంగారుకుంట తాండ, చింత చెట్టు, ఇందిరానగర్, తాడిచెట్టుతండా తదితరగ్రామాల్లో భూములు సస్యశ్యామలం కానున్నాయని అనాభా వం వ్యక్తం చేసారు. నూతనంగా అడవిదేవులపల్లిని మండలంగా ఏర్పాటు చేయడం వలన ప్రజలకు సౌకర్యవంతంగా ఉందన్నారు. అడవిదేవులపల్లి మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధి పనులకు సంబంధించి 358 కోట్లు 78లక్షల 90 వేల రూపాయలు వెచ్చించి అన్ని రకాలుగా అభివృద్ధి చేసామన్నారు. దీంతోపాటు సంక్షేమ పథకాల ద్వారా 223 కోట్లు, 58 లక్షల 72 వేల రూపాయలు లబ్ది దారులకు అందించడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేదలందరికీ సంక్షేమ పథకాలు పొందుపరచడం జరిగిందని, మళ్ళీ రానున్నది బి ఆర్ ఎస్ ప్రభుత్వమేనని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేసీఆర్ అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడానికి తనను మరల ఆదరించి, మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపిపి ధనావత్ బాలాజీనాయక్, జడ్పీటీసీ కుర్ర సేవ్య నాయక్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కురాకుల చిన రామయ్య, మాజీ ఎంపిపి కురాకుల మంగమ్మ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొత్తమరెడ్డి, వైస్ఎంపిపి కురాకుల మల్లేశ్వరి గోపినాథ్, మండల రైతూ బంధు సమితి అధ్యక్షుడు ఎం. సూర్యానాయక్ అయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, పీఏసీస్ డై రెక్టర్లు, మాజీ సర్పచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖల అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# 9న నామినేషన్ భారీగా తల్లిరండి

**– మిర్యాలగూడ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి**

107



**దామరచర్ల నవంబర్ 6 (మనం న్యూస్ ):** ప్రజల గొంతుకైనా కమ్యూనిస్టులను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో రంగారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై రాజిలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని అందరివాడిగా పనిచేస్తానని చెప్పారు. ధన బలం, సేవా బలం మధ్యనే ఎన్నికలు జరుగుతున్నాయని నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండి నిజమైన ప్రజా సేవకులకు ఓటేసి గెలిపించాలని కోరారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ వాహనాలలోనే మధ్యాన్ని తరలించి నిలువ చేసినట్లు ఆరోపించారు. ప్రతిరోజు కుల సంఘాలను, ఇతర సంఘాలను సమావేశాలు జరిపి దావతులిస్తూ ఎన్నికల కోడ్ ను ఉల్లంగిస్తున్నారని విమర్శించారు. కొందరు నాయకులు డబ్బును నమ్ముకుని రాజకీయం చేస్తున్నారని ప్రజలు ఆలోచించి ఓటు వేసి భవిష్యత్తును కాపాడుకోవాలని కోరారు. నియోజకవర్గా ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అందరివాడిలా అన్ని వర్గాల ప్రజల సంక్షేమ కోసం పని చేస్తారని చెప్పారు మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మిర్యాలగూడ ప్రాంత ప్రజల గౌరవాన్ని ప్రతిష్టను పెంచే విధంగా కృషి చేశానని గుర్తు చేశారు. నిత్యం 16 గంటలకు పైగా ప్రజల కోసం పనిచేసే తనకు మరోసారి అవకాశం కల్పించి అసెంబ్లీకి పంపించాలని రైతులు కార్మికులు నిరుద్యోగులు మహిళలు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై గొంతుకతో ప్రశ్నించి పోరాటం చేస్తానని చెప్పారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇప్పించడంలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని మిర్యాలగూడలో జర్నలిస్టులు లక్షల ఖర్చు పెట్టి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు తాను గెలిచిన వెంటనే జర్నలిస్టులకు 300 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించడంతోపాటు ఇళ్ల నిర్మాణం కోసం పది లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేసే విదంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. నిధులు,నీళ్ల,నియామకాల సాధించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అలాంటి వారి అవసరమా.. వారిని అవకాశం ఇవ్వడం అవసరమా.. ప్రజలే నియమించుకోవాలని రంగారెడ్డి అన్నారు. ప్రలోభాలకు గురిచేసే అభ్యర్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. 45 సంవత్సరాలుగా రాజకీయంగా ఉన్నానని, నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నని తెలిపారు. కలిసొచ్చే వారిని, పార్టీలను కలుపుకొని పోయి ఎన్నికలోకి పోతామని చెప్పారు. రాష్ట్రంలో 14 మంది అభ్యర్థులను ప్రకటించామని, మరో 3,4 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల ను ఎంపిక చేస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలో మరి కొన్ని చోట్ల పోటీ చేస్తామని, వారి పేర్లను త్వరలో ప్రకటిస్తామన్నారు.ఈ నెల 9 న నామినేషన్ వేస్తామని, దీనికి నియోజకవర్గ పరిధిలో వేలాది మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణ రావు, తిరుపతి రామ్మూర్తి, వరలక్ష్మి, చౌగాని సీతారాములు, కె.రమేష్, పాపి రెడ్డి, సైదులు, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, ఖాజా మొయినోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ అభివృద్ధి ప్రధాత మన భాస్కరన్న




**దామరచర్ల నవంబర్ 6 (మనం న్యూస్ ):** పైన ఫోటోలో.. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా మిర్యాలగూడ అభివృద్ధి ప్రదాత ప్రజా సంక్షేమ రథసారథి.. మిర్యాలగూడ ఎమ్మెల్యే ఎన్ భాస్కర రావు గారు 2014 నుండి 2023 వరకు చేసిన అభివృద్ధిని వివరించారు .. అభివృద్ధి చేసి మళ్లీ మూడోసారి ప్రజాదీవెనలతో ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలవబోతున్నారు ... మరి కాంగ్రెస్ పార్టీ దమ్ముంటే మిర్యాలగూడ నియోజకవర్గం ప్రజలకు ఏమి అభివృద్ధి చేసిందో చెప్పి ఓట్లు అడగాలి... మజ్జిగ పెరుగన్నం పులిహోర తాత్కాలిక ఆనందాన్ని ఇచ్చే వ్యక్తిగత ప్రయోజనాల కోసం పబ్లిసిటీ కోసం ఇచ్చే.. తాహిళాలు కావు.. మిర్యాలగూడ ప్రజలు తెలివిగా ఆలోచించాలి.. కెసిఆర్ గారి సంక్షేమ పథకాలు ప్రతి ఇంట్లో ప్రతి గ్రామంలో పట్టణంలో నియోజకవర్గ వ్యాప్తంగా వేలకోట్ల రూపాయలు అమలయ్యాయి... మిర్యాలగూడ ఓటర్లు దయచేసి ఒక్కసారి ఆలోచించండి... కాంగ్రెస్ పార్టీ పెరుగన్నం మజ్జిగ పులిహోర .. బి ఆర్ ఎస్ పార్టీ... కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మిషన్ భగీరథ రైతుబంధు రైతు బీమా.. లిఫ్ట్ ఇరిగేషన్ చెక్ డ్యాములు కెసిఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు.. సీఎం బ్రేక్ ఫాస్ట్ దళిత బంధు బీసీ బందు మైనార్టీ బందు కంటి వెలుగు ఒకటి కాదు ఎన్నో ఉన్నాయి... కాంగ్రెస్ పార్టీ పెరుగన్నం పులిహోర మజ్జిగ.. వాళ్లు చెప్పే వ్యక్తిగత స్కీములకు మోసపోకండి... ఆలోచించి ఓటు వేయండి... కారు గుర్తుకు ఓటేయండి భాస్కర్ అన్నని గెలిపియండి మిర్యాలగూడ సంక్షేమాన్ని కొనసాగించండి..

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి



**చిట్యాల, నవంబర్ 06(మనం న్యూస్ ):** నకరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ. చిట్యాల మున్సిపల్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నకరేకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. తాను తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నందుకు సంతోషంగా ఉందని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి వెల్లడించారు. రాజకీయ గురువు అయినటువంటి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను విశ్వాసం మరిచి దుర్మార్గంగా మాట్లాడడం తనను తీవ్రంగా కలచి వేసిందని, ఆయన మాట్లాడిన తీరు తనకు నచ్చక బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు ఆదివారం రాత్రి నల్గొండ లో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వేముల వీరేశంతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రకటించారు. తాము రెండుసార్లు చిరుమర్తి లింగయ్యను ఎమ్మెల్యేగా గెలిపించామని, దానికి లింగయ్య తనను మునిసిపల్ చైర్మన్ గా ఎన్నిక కావడానికి సహకరించినందుకు చెల్లుకు చెల్లు అయ్యిందని అన్నారు. నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కోసం తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ప్రాణం ఉన్నంతవరకు కోమటిరెడ్డి బ్రదర్స్ తోనే తన ప్రయాణం సాగుతుందని కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి అన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై ఇరుగు రవి



**చిట్యాల, నవంబర్ 06(మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా చిట్యాల మండలం లోని తాళ్ల వెల్లంల, నేరడ, గ్రామం లో సోమవారం కేంద్ర బలగాలతో కలిసి చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. చిట్యాల ఎస్ఐ మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు భంగం కలగకుండా, ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, ఎన్నికలు సజావుగా జరగాలని ప్రజలకు సమాచారం అందిస్తూ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రానున్నది బిజెపి సర్కారే

### - శిరహాట్టి ఎమ్మెల్యే, ఎన్నికల ఇంచార్జి చంద్రు లామని





**ఆత్మకూరు(ఎం), నవంబర్ 6 (మనం న్యూస్):** ఆలేరు అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని కర్ణాటక రాష్ట్ర శిరహట్టి ఎమ్మెల్యే, ఎన్నికల ఇన్చార్జి చంద్రు లామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శిరహాట్టి ఎమ్మెల్యే, ఎన్నికల ఇంచార్జి చంద్రు లామని, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పడాల శ్రీనివాస్ సోమవారం మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అన్నదమ్ముల్లా కలిసిపోతూ తెలంగాణ అభివృద్ధిని అడ్డు కుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్కు చేరుతున్నారు. తప్ప విమర్శలు ఎక్కడ చేయడం లేదని, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్నపుడు ఈ పథకాలు ఎందుకు పెట్టలేదని విమర్శించారు. వివిధ గ్రామాల నుండి 50 మంది పార్టీలో చేరారు. చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ మోర్చాలా అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా, మండల నాయకులు, శక్తి కేంద్రాల ఇంచార్జిలు, బూత్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను గెలిపించండి అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిద్దాం

### -ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్
### -నిత్యం అందుబాటులో ఉంటా... ఆశీర్వదించండి



**అనంతగిరి నవంబర్ 07 (మనం న్యూస్)** బిఆర్ఎస్ ను గెలిపించండి అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిద్దామని బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండలంలోని బొజ్జగూడెం తండా, అనంతగిరి, పాలవరం, రంగయ్య గూడెం,పాలవరం తండా,చనుపల్లి, త్రిపురవరం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించినారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ నేను ఇక్కడే పుట్టాను.. ఇక్కడ పెరిగాను.. నా గతమంతా ఇక్కడే.. భవిష్యత్తు అంతా ఇక్కడే... నా జీవితం ప్రజాసేవకే అంకితమని తెలిపారు.మీ బిడ్డగా మరో సారి మీ ముందుకు వచ్చా ఆశీర్వదించండిఅని నేను దాచుకోవడానికి, దోచుకోవడానికి రాలేదని ప్రజాసేవ చేసేందుకు వచ్చానని తెలిపారు. రాజకీయంలోకి రాకముందే నేను సంపాదించిన సంపాదనతో ఇక్కడ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టానని చేసిన సేవలను ప్రజలకు గుర్తు చేశారు. అపోహలు వీడాలని, అనుమానాలు వద్దని అందరి లక్ష్యం బిఆర్ఎస్ గెలుపు పేనని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోను, చేసిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు వివరించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందన్నారు. ఇప్పటికే రైతుబీమా తరహాలో ఇకనుంచి తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరికీ ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రూ.5లక్షల బీమా అందిస్తానని. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఆ పథకాలన్నీ అమలుచేసే సత్తా ముఖ్యమంత్రి కేసీఆర్‌కే ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వారి పరిపాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు అమలుచేయడంలేదంటూ ప్రశ్నించారు. ఇప్పటికే కర్నాటకలో విద్యుత్ సరఫరా లేక రైతులు రోడ్డెక్కుతున్నారని ఆ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. అలవకాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారంటూ ఆరోపించారు. దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మరోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి శశిధర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి రమేష్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వేనపల్లి వెంకటయ్య గూగుల్ శీను ఎంపీటీసీ సంధ్యా సైదులు శ్రీనివాసు బిక్షమయ్య భూపాల్ రెడ్డి వెంకట్ రెడ్డి వెంకటప్పయ్య ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

### -బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య



**నకిరేకల్,నవంబర్ 06,(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నకిరేకల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్ధం బాలరాజు ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని పలు వార్డుల నుండి 100 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మునుగోడు, ఖమ్మం, నల్గొండ నుండి ఎన్ని వేల కోట్లు వచ్చినా నియోజకవర్గ ప్రజల మనసు చిరుమర్తి వైపే ఉంటుందని నకిరేకల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు.135 కోట్లతో నకిరేకల్ పట్టణాన్ని అభివృద్ధి చేశానని,వీరేశం తన ఐదేళ్ల కాలంలో ఐదు కోట్లు కూడా పట్టణానికి తీసుకురాలేకపోయాడని, అలాంటి వీరేశానికి ఎందుకు ఓట్లు వేస్తారని అన్నారు. కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ని గెలిపిస్తాయని, నకిరేకల్ ప్రజలు ఆశీర్వదించి,మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని, డిసెంబర్ మూడో తారీకు నకిరేకల్ గడ్డమీద బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామన్నరు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, సుంకరి మల్లేష్ గౌడ్ తదతరులు ఉన్నారు.పార్టీలో చేరిన వారిలో ముద్దం బాలరాజు,అనుములపురి శ్యామ్ ప్రసాద్, చింతకాయల ప్రవీణ్,నల్లగొండ రమాకాంత్, గుండగొని నాగరాజు దిండుగుల లింగయ్య, ఆమారాజుల శంకర్,కల్లేపల్లి శ్రీకాంత్, ముద్ధం రాంబాబు,ముద్దం వెంకన్న, దిండుగుల వెంకన్న,బిక్షం, మహేష్,లింగయ్య, శ్రీను,నవీన్, సైదులు,ముద్దం బాలమ్మ,లక్ష్మమ్మ ఉన్నారు.

## బీఫామ్ అందుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం



**నకిరేకల్, నవంబర్ 06,(మనం న్యూస్):** నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ AICC నాయకుల చేతుల మీదుగా బీ ఫామ్ అందుకున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మరియు మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**మనం న్యూస్ హాలియా 6 నవంబర్ 23:** అనుముల మండలం చింతగూడెం గ్రామానికి చెందిన BRS 30 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి బైరెడ్డి కోటిరెడ్డి గారి ఆధ్వర్యంలో మాజీ clp నేత కుందూరు జానారెడ్డి మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గం MLA అభ్యర్థి శ్రీ కుందూరు జయవీర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..పార్టీలో చేరిన ముఖ్యులు: మాజీ వార్డ్ మెంబర్లు సినాలా గంగయ్య, వడ్డెగోని అనసూయ మరియు పల్లెబోయిన నారాయణ, తోట ప్రవీణ్ కుమార్, పల్లెబోయిన లింగమ్మ, పల్లెబోయిన సైదమ్మ, కోటేష్ తదితరులు ఉన్నారు. లిఇట్టి కార్యక్రమంలోలి అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి మల్లిరెడ్డి లింగారెడ్డి మాజీ ఎడమ కాలువ వైస్ చైర్మన్, గౌని రాజారమేష్ యాదవ్ నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు,హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షులు పిల్లి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, అనుముల మండల యూత్ అధ్యక్షులు నకిరేకంటి సైదులు,కుందూరు రాజేందర్ రెడ్డి,తక్కెళ్లపల్లి సైదులు, SC సెల్ అధ్యక్షులు ఎడవెల్లి రంజిత్ పోలె మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లోకి చేరిన మరో కుటుంబం



**పెద్దఅడిశర్లపల్లి:నవంబర్ 06(మనం న్యూస్):** గుడిపల్లి మండలం కోదండపురం గ్రామంలో బి.ఆర్.ఎస్ యువ నాయకులు ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కుర్ర ఏడుకొండలు కుటుంబం బిఆర్ఎస్ పార్టీలోకి రావడం జరిగింది. అనంతరం శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు,ఎన్నో సంక్షేమ పథకాలు, నిరుపేదలకు,రైతులకు, మహిళలకు,విద్యార్థులకు, అన్ని వర్గాలకు సంబంధించి ఎన్నో పథకాలను మన ముందు ఉంచారు,అలాగే మన నియోజకవర్గ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారు చేసిన అభివృద్ధిని ఉద్దేశించి,ఆయన మాట్లాడారు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా ప్రతి ఒక్కరూ గడపగడపకి తీసుకెళ్లి రవీంద్ర కుమార్ గెలుపు కొరకు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దగట్టు సర్పంచ్ నరేంద్రనాయక్, మాదాపురం సర్పంచ్ పద్మ జగన్, బూరం గురువయ్య యాదవ్, స్థానిక సర్పంచ్ మైనం రాని వెంకటయ్య, ఉపసర్పంచ్ ముచ్చర్ల సత్యనారాయణ,మైనం శ్రీను,మైనం కొండల్, గుడుగుంట్ల లచ్చయ్య, పోలే పరమేష్,శంకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందడంలో కుంటుపడింది





**భువనగిరి, నవంబర్ 6 (మనం న్యూస్):** భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామంలో సోమవారం భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలతో ర్యాలీగా వెళ్లి బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ పైళ్ళ శేఖర్ రెడ్డి అసమర్థత వల్ల భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందడంలో కుంటుపడిందని, హైదరాబాద్ కు కూత వేటు దూరంలో ఉండి ఎంతో అభివృద్ధి చెందాల్సిన భువనగిరి నియోజకవర్గం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని, ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత పెరిగిందని, రెండు పర్యాయాలు ఎమ్మెల్యే అయినప్పటికీ శేఖర్ రెడ్డి భువనగిరికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలనీ తేలేకపోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని, పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందాల్సిన భువనగిరిలో ఐటీ మరియు ఇతర పరిశ్రమలు రాకపోవడానికి పదేళ్లుగా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి ప్రజా సమస్యలపై మౌనం వహించడమేనని, ఇసుక, గుట్టలను కబ్జా చేసి స్వలాభం చుసాడే తప్పా ప్రజా సమస్యలను పట్టించుకోలేదని, కచరా (కల్వకుంట్ల చంద్రశేఖర రావు) ముఖ్యమంత్రి హయాంలో ఎమ్మెల్యే గా ఉన్న శేఖర్ రెడ్డి కి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. బస్వా పూర్ గ్రామ ప్రజలు తమ ఓటు ద్వారా ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇస్తే నిరుద్యోగులకు ఉపాధి కలిగేలా ఇక్కడికి ఐటీ హబ్ ఏర్పాటు చేసి 30వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తానని తద్వారా అక్కడ ఇంకా ఇతర సేవలకు 60 వేల మందికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన నెల లోపల గ్రామానికి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయిస్తానని, భువనగిరి కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను స్వంత నిధులతో నాణ్యత ప్రమాణాలతో ఏర్పాటు చేయిస్తానని, ట్రిబుల్ ఆర్ లో సన్న చిన్నకారు రైతులకు అన్యాయం జరిగిందని వారికి న్యాయం జరిగేలా చూస్తానని, బీ ఎన్ తిమ్మాపూర్ గ్రామస్థులకు అండగా ఉండి వారికి న్యాయం జరిగేలా చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాటురి అనిల్, కడారి వెంకటేష్, ఉడుత చంటి బాబు, దూసరి మహేష్, దుర్గపతి శ్రీను, శ్రీకాంత్, మచ్చ విష్ణు, మచ్చ శివకుమార్,పులి స్వామి, ఉడుత గణేష్, పులి ప్రదీప్, పులి సాయి బాబు, దుసరి గణేష్, ఇండ్ల మహేష్, రాసాల శివలింగయ్య, రాసాల వీరకుమార్, మాటురి సాయి, ఉడుత భార్గవ్, అరుముళ్ళ ఆంజనేయులు, నరాల మల్లేష్, కావడి నూతన్, రాసాలా శ్రీకాంత్, మచ్చ రమేష్, రాసాల రామ్, రాసాల నవీన్, తుమ్మల భాను, రాసాల శ్రీకాంత్, మచ్చ వెంకటయ్య, మాటూరి అరుణ్ కుమార్, ఉడుత బాలస్వామి, ఉడుత కిరణ్, దుసరి కిరణ్, దూసరీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతుక కమ్యూనిస్టులను గెలిపించాలి...!

**– మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు కృషి..!**

**– ధన, సేవ బలం మధ్యనే ఎన్నికలు..!**

**– జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తా..!**

**– 9న నామినేషన్ దాఖలు..!**



**మిర్యాలగూడ నవంబర్ 06 (మనం న్యూస్) :** ప్రజల గొంతుకైనా కమ్యూనిస్టులను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని, అందరివాడిగా పనిచేస్తానని చెప్పారు. ధన, సేవా బలం మధ్యనే ఎన్నికలు జరుగుతున్నాయని, నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండి నిజమైన ప్రజా సేవకులకు ఓటేసి గెలిపించాలని కోరారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ వాహనాలలోనే మధ్యాన్ని తరలించి నిలువ చేసినట్లు ఆరోపించారు. ప్రతిరోజు కుల సంఘాలను, ఇతర సంఘాలను సమావేశాలు జరిపి దావతులిస్తూ ఎన్నికల కోడ్ ను ఉల్లంగిస్తున్నారని విమర్శించారు. కొందరు నాయకులు డబ్బును నమ్ముకుని రాజకీయం చేస్తున్నారని ప్రజలు ఆలోచించి ఓటు వేసి భవిష్యత్తును కాపాడుకోవాలని కోరారు. నియోజకవర్గ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అందరివాడిలా అన్ని వర్గాల ప్రజల సంక్షేమ కోసం పని చేస్తామని చెప్పారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రజల కోసం పనిచేసే తనకు మరోసారి అవకాశం కల్పించి అసెంబ్లీకి పంపించాలన్నారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇప్పించడంలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని మిర్యాలగూడలో జర్నలిస్టులు లక్షలు ఖర్చు పెట్టి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తాను గెలిచిన వెంటనే జర్నలిస్టులకు 300 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తామన్నారు. ఈ నెల 9 న నామినేషన్ వేస్తామని, దీనికి నియోజకవర్గ పరిధిలో వేలాది మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణ రావు, తిరుపతి రామ్మూర్తి, వరలక్ష్మి, చౌగాని సీతారాములు, కె.రమేష్, పాపి రెడ్డి, సైదులు, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, ఖాజా మొయినోద్దీన్ ఉన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టికెట్ పిడమర్తి రవికి కేటాయించాలి




**మనం మోత్కూర్:** తెలంగాణ విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించి 182 కు పైగా కేసులతో నెలల కొద్ది జైలు జీవితం గడిపి,తెలంగాణ సాధనలో భూమిక పాత్ర పోషించిన డా.పిడమర్తి రవి కి తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని రాష్ట్ర ఉద్యమ నాయకులు జంగ చంద్రశేఖర్, గడ్డం అనిల్ కుమార్ (టిల్లు) కోరారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉద్యమ నాయకులు సోమవారం ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించిన నాయకుడని, రాష్ట్ర బహుజన గొంతుకగా ఎన్నో సమస్యలపై స్పందించి పోరాడిన వ్యక్తి అని,తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా పని చేసిన అనుభవంతో ఉన్న నాయకుడని,తుంగతుర్తి నియోజకవర్గం లో ఎస్సీ సామాజిక వర్గంలో మాదిగ సామాజిక వర్గం ఓట్లు 60 వేల పైగా ఉండటంతో సామాజిక వర్గానికి టికెట్ ఇస్తే తుంగతుర్తి లో కాంగ్రెస్ గెలుపు సులువుతుందని అన్నారు.విద్యార్థి నాయకుడిగా రాష్ట్రస్థాయిలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు తెలిసిన అనుభవంతో తుంగతుర్తి అభ్యర్థిగా ప్రకటించడం పట్ల అధికార పార్టీని ఓడించడం తేలికగా ఉంటుందని,కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిడమర్తి రవికి టికెట్టు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.నవీన్ చారి,నోముల సందీప్,తరుణ్, శివ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరికలు



**పెద్దఅడిశర్లపల్లి:నవంబర్06(మనంన్యూస్)** పీ.ఏ.పల్లి మండలం బాలాజీ నగర్ లో కారు జోరు పెంచింది కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ముఖ్య కార్యకర్త మెగావత్ సక్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెగావత్ గోవిందు నాయక్ శ్రీరామ్ నాయక్ బాలు నాయక్‌తో పాటు పాలపాటి తండకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులు రమావత్ రాము నాయక్ బోడా నాయక్ వారితో పాటు వారి అనుచరులు 60 కుటుంబాలు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మెగావత్ బన్సీలాల్ నాయక్ సర్పంచ్ పార్వతీ వెంకన్న మాజీ ఎంపీటీసీ కర్నాటి రవికుమార్ బీ.ఆర్.ఎస్ మండల పార్టీ జాయింట్ సెక్రెటరీ మెగావత్ బాసు నాయక్ ఆధ్వర్యంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి మరియు సింగిల్ విండో చైర్మన్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వల్లపు రెడ్డి సమక్షంలో బీ.ఆర్.ఎస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెరా భాస్కర్ రెడ్డి, ముత్యంరావు, ఏడుకొండలు యాదవ్,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నర్సింహ, సింగిల్ విండో డైరెక్టర్ తెరా మణిపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్, కార్యకర్తలు,ఉప సర్పంచ్ కవిత పాండు,వార్డు సభ్యులు లక్ష్మణ్ నాయక్, రవి నాయక్,కిషన్ నాయక్, కస్ను నాయక్, ధర్మానాయక్, శ్రీను నాయక్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ బిఆర్‌యస్ పార్టీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**– ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ**



**మనం న్యూస్ హాలియా 6 నవంబర్ 23:** నల్లగొండ జిల్లా: ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్ మిర్యాలగూడ నందు...... నాగార్జునసాగర్ నియోజకవర్గం.... తిరుమలగిరి(సాగర్) మండలం,రాజవరం గ్రామ వాస్తవ్యులు,యం.సి.కె.ఆర్ గారి ముఖ్య అనుచరుడు,మాజీ బి.ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షుడు బోల్లేపల్లి వెంకట రమణ రాజు గారి జన్మదిన వేడుకలు..... లిబినల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి గారిబిలి సమక్షంలో ఘనంగా జరిగాయి. బి.వి రమణ రాజు జన్మదిన సందర్భంగా ఎమ్మెల్సీ గారు,శాలువాతో సత్కరించి,బర్త్డే కేకు కట్ చేసి,శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం బి.వి రమణ రాజు ఎమ్మెల్సీ గారి ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో..... తిరుమలగిరి(సాగర్)మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు జయరామ్ నాయక్,యల్లపురం తండా సర్పంచ్ భీక్ష్యా నాయక్, రంగుండ్ల సర్పంచ్ కొటియా నాయక్,నాగార్జునసాగర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు,న్యాయవాది జిల్లెపల్లి శ్రీనివాస్, శ్రీరాం పల్లి మాజీ సర్పంచ్,యువ నాయకులు లింగాల శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు తన ఓటును ప్రశాంతమైన వాతావరణంలో వినియోగించుకోవాలి: చౌటుప్పల్ ఏసిపి మొగులయ్య



**మనంమోత్కూర్:** ప్రశాంతమైన వాతావరణంలో ఓటరు తన ఓటును వినియోగించుకోవాలని, చౌటుప్పల్ ఏసిపి మొగులయ్య అన్నారు సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ప్రతి వార్డు తిరుగుతూ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాచకొండ సిపి, డిసిపి ఆదేశాల మేరకు రాబోయే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పారా మిలిటరీ. ఫోర్స్ తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, ఓటరు తన ఓటు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రామన్నపేట సీఐ మోతిరామ్, మోత్కూర్ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, అడ్డ గూడూరు, ఆత్మకూరు ఎస్సైలు నాగరాజు లు పాల్గొన్నారు.

## రాగడప గ్రామంలో 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**త్రిపురారం, నవంబర్ 6 మనం న్యూస్:** నాగార్జున సాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం రాగడప గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తల 25 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి లినాగార్జున సాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌరవ శ్రీ జయవీర్ కుందూరులి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకి కాంగ్రెస్ పార్టీ ప్రచారం జెడ్పీటిసి భారతి & భాస్కర్ నాయక్



**త్రిపురారం నవంబర్ 6 మనం న్యూస్:** ఈ రోజు త్రిపురారం మండలం లోని వస్రాంతండా గ్రామపంచాయతి గుడితండ లో గడపగడప కు కాంగ్రేస్ పార్టీ 6gurantee కార్డ్ గురించి ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో త్రిపురారం జడ్పీటీసీ భారతి భాస్కర్ నాయక్ అండ్ బ్లాక్ కాగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్ మండల మహిళ అద్యక్షురాలు ధనావత్ పద్మ, మరియు గ్రామ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్ రెడ్డి మూడవసారి గెలవాలని పాదయాత్ర




**భువనగిరి, నవంబర్ 6 (మనం న్యూస్):** జక్క రాఘవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పైళ్ల శేఖర్ రెడ్డి మూడవసారి భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలవాలని నాగిరెడ్డిపల్లి గ్రామం నుండి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు గ్రామ యువకులతో కలిసి పాదయాత్రగా బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క రాఘవేందర్ రెడ్డి, పైళ్ల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, చందుపట్ల మాజీ సింగిల్విండో చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగానీ వెంకట్ గౌడ్, కేశవపట్నం రమేష్, మధు, దేవేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**త్రిపురారం నవంబర్ 6 మనం న్యూస్:** నాగార్జున సాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం గంటారావ్ క్యాంపు గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తల 10 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి లినాగార్జున సాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌరవ శ్రీ జయవీర్ కుందూరులి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పైళ్ళ శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**భువనగిరి, నవంబర్ 6 (మనం న్యూస్):** బస్వాపురం గ్రామంలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి పైళ్ల వనిత రెడ్డి బిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే పైళ శేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. అలాగే శాసనసభ ఎన్నికల్లో భాగంగా భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని పైళ్ల మన్విత రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ రాసాల మల్లేష్, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, రాసాల శేఖర్ యాదవ్, పుట్ట వీరేశం యాదవ్, రాసాల కుమార్, నలమాస సత్యనారాయణ గౌడ్, మాజీ సింగిల్విండో చైర్మన్ బల్గూరు



మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, జెక్క రాఘవేందర్, రకెల శ్రీనివాస్, కేశవపట్నం రమేష్, మూలే నాగేంద్ర బాబు, పోల ప్రవీణ్, సిల్వేరు మధు, కంకల మహేష్, ముంత సతీష్, జైపాల్ రెడ్డి, జనగాం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అలాగే భువనగిరి మండలం నందనం గ్రామంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని పైళ్ల శేఖర్ రెడ్డి తనయురాలు పైళ్ల మన్విత రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడమంచి ప్రభాకర్, మట్ట ధనుంజయ్ గౌడ్, పీఏసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర రెడ్డి, మహేందర్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నలమాస రమేష్, బి.అర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చందుపట్ల రాజేశ్వర్, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, మాజీ సింగిల్విండో చైర్మన్ బల్గూరు మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆబ్బగాని వెంకట్ గౌడ్, జెక్క రాఘవేందర్, రకెల శ్రీనివాస్, కేశవపట్నం రమేష్, మట్ట బాలకృష్ణ, మూలే నాగేంద్ర బాబు, సిల్వేరు మధు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి రమాదేవి ప్రచారం



**నల్గొండ - నవంబర్ 6 (మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ శాసనసభ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి గారి సతీమణి కంచర్ల రమాదేవి నేడు నల్గొండ పట్టణంలోని.. 13వ వార్డులోని, బాలాజీ నగర్ విద్యుత్ నగర్ ఎన్టీఆర్ కాలనీ సుందరయ్య కాలనీలో ని ప్రాంతాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. నలగొండ పట్టణంలో 1350 కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధిని చూసి.. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాలన్నా ప్రారంభించిన పనులు పూర్తి కావాలన్నా మళ్ళీ కంచర్ల భూపాల్ రెడ్డి గెలవాలని.. అందుకే కారు గుర్తుపై ఓటు వేసి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే కంచర్ల భూపాల్ రెడ్డి గారిని పెద్ద మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఇంటింట ప్రచారం చేశారు... ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సమయంలో ప్రజలు ఎదురేగి నుదుట కుంకుమతో ఇంట్లోకి ఆహ్వానించి ఘన స్వాగతం పలికారు.. మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి మందడి లిఖిత సైదిరెడ్డి, కౌన్సిలర్ ఊటుకూరు వెంకటరెడ్డి, గుండ్రెడ్డి రాధిక యుగంధర్ రెడ్డి,దోనాల సుభాషిణి నాగార్జున్ రెడ్డి, కత్తుల సంధ్య గాలి రాధిక, కంచర్ల విజయ రెడ్డి శ్రీవాణి, భవాని మరి సత్తయ్య సిరిగిరి సురేష్ రెడ్డి జూలకంటి శ్రీధర్ తదితరులు వెంట ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో వరికోత యంత్రం దగ్నం

**ఆత్మకూర్(ఎం), నవంబర్ 6 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలో గల పల్లెపహాడ్ గ్రామంలో సోమవారం సాయంత్రం దాసరి గిరిబా బుకు చెందినటువంటి వరికోత యంత్రం ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి అప్రమత్తమైన చుట్టుపక్కల వారు స్పందించి మంట లార్పాలని ప్రయత్నించారు. దాసరి గిరిబాబు ఆవేదన వ్యక్తం చేస్తూ నాకు జీవనాధారమైన యంత్రం ఒక్కసారిగా ఇలా జరిగేసరికి తీవ్ర నిర్భాందికి గురైన అతన్ని చూసిన గ్రామస్తులు తనకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం ఇప్పించి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## బీఆర్ఎస్ ను గెలిపించాలి..!

**మిర్యాలగూడ నవంబర్ 06 (మనం న్యూస్) :** అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను వర్తింప చేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే ముందు వరసలో ఉంచిన బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి సీఎం కేసీఆర్ కు తనకు హ్యాట్రిక్ విజయం అందించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం అడవిదేవులపల్లి మండలం నడిగడ్డ, సారేగూడెం, చిట్యాల, బంగారికుంట తండా, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేసింద్రు. అభివృద్ధి కొనసాగింపు కి బీఆర్ఎస్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి.

# ఎమ్మెల్యే గాధరి కిశోర్ కుమార్‌ను మూడవసారి గెలిపించాలి



**– బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను గడపగడపకు తిరుగుతూ వివరిస్తున్న కొండ సోమల్లు**

**మనం మోత్కూర్:** తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్ కుమార్‌ను మూడోసారి గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కొండ సోమల్లు అన్నారు మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడపలో సోమవారం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల మేనిఫెస్టోని గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మరో మారు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ గారి కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లోడంగి రామకృష్ణ, తొంట శ్రీను, 3వ వార్డు కౌన్సిలర్ లెంకల సుజాత వేణు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నేబోయిన లింగయ్య, బొడిగె శ్రీను, అగ్గి రాములు, రైతుబంధు సమితి గ్రామ కో ఆర్డినేటర్ దండెబోయిన వెంకన్న, టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు దండెబోయిన శ్రీను, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి మోహన్ రెడ్డి, పసునూరి రాంరెడ్డి, మెరుగునరసయ్య,అనంతదాసు సోమయ్య, లోడంగి నరసయ్య, దండెబోయిన శ్రీశైలం, బోడ భాస్కర్ ,తొంట కృష్ణా, బోడ శ్రీను, తొంట అబ్బులు, యూత్ నాయకులు దండె బోయిన నాగరాజు,కొమ్ము సంతోష్, బోడ ఆంజనేయులు, అంబటి ఆంజనేయులు, అన్నేబోయిన సాయి కుమార్,బుంగ నవీన్, ఎర్రవెల్లి నవీన్, తొంట నరేష్ (Tk),ఎర్రవెల్లి మధు, ఏనూతుల సంతోష్,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు దండెబోయిన మల్లయ్య, కొమ్ము కొమురయ్య, చల్ల నరసింహ్మా,జోగు ఎల్లయ్య, ఎర్రవెల్లి ముత్తయ్య, బుంగ ముత్తయ్య, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**– బిఆర్ఎస్కు రాజీనామా చేసిన మునుగోడు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు**



**నల్గొండ/ నాంపల్లి నవంబర్ 6 (మనం న్యూస్):** మునుగోడు నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఆ పార్టీకి రాజీనామా చేశారు. సోమవారం నల్గొండ పట్టణంలోని నారబోయిన రవి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ ఛాంబర్స్ రాష్ట్ర అధ్యక్షులు, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మునుగోడు జడ్పీటిసి నారా బోయిన స్వరూప రవి ముదిరాజ్, నాంపల్లి జెడ్పీటిసి ఏవి రెడ్డి నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి మాట్లాడారు. మునుగోడు ఎమ్మెల్యే కుసుగుంట్ల ప్రభాకర్ రెడ్డి మొండి వైఖరి వల్లే పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. 2023 ఎమ్మెల్యే ఎన్నికల్లో కుసుగుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఓడిస్తామన్నారు. డిపాజిట్ దక్కకుండా చేస్తామన్నారు. ఆ పార్టీకి రాజీనామా చేసిన వారిలో నాంపల్లి వైస్ ఎంపీపీ పోనుగోటి రజిని వెంకన్న, మండల కో ఆప్షన్ నెంబర్ మొహమ్మద్ రఫిక్ పాల్గొన్నారు.